Connecticut Birth to Three System

# IDEA పార్ట్ C కింద తల్లిదండ్రులు హక్కులు

అభివృద్ధి ఆలస్యం కావడం లేదా వైకల్యతలు ఉండే నవజాత శిశువులు మరియు పసిపిల్లల తల్లిదండ్రుల కొరకు

జనవరి 2022

# చట్టం ఏమి చెబుతోంది

ఒక కుటుంబంలో ప్రత్యేక అవసరాలతో ఉన్న బిడ్డ ఉన్నప్పుడు, జీవితం ఆశించిన దానికంటే మరింత సంక్లిష్టంగా ఉంటుంది.

బిడ్డ అభివృద్ధికి బిడ్డ కుటుంబం కంటే ఎవరూ ముఖ్యమైనవారు కాదు. అందువల్లనే ఫెడరల్ చట్టం కింద వారి హక్కులను తెలుసుకోవడం ద్వారా తల్లిదండ్రులు ఇన్‌ఛార్జ్‌గా ఉండాలి.

ఆ లక్ష్యాన్ని సాధించేందుకు సాయపడటానికి ఈ బుక్‌లెట్ రాశారు.

Individuals with Disabilities Education Act (IDEA, వైకల్యతలు ఉన్న వ్యక్తుల ఎడ్యుకేషన్ చట్టం) అనే ఫెడరల్ చట్టం ఉంది, ఇది వైకల్యతలు లేదా అభివృద్ధి ఆలస్యం అయ్యే పిల్లలకు ప్రత్యేక విద్యను పర్యవేక్షిస్తుంది. ఈ చట్టం పార్ట్ C నవజాత శిశువులు మరియు పసిపిల్లలు ఉన్న కుటుంబాలకు అందించే మద్దతును కవర్ చేస్తుంది, మరియు ప్రొసీజరల్ సేఫ్‌గార్డ్స్ అనేది నిర్దిష్ట హక్కులకు భరోసా ఇస్తుంది. 211 చైల్డ్ డెవలప్‌మెంట్ వద్ద Birth to Three System(బర్త్ టూ త్రీ సిస్టమ్)కు రిఫరల్ చేసిన పాయింట్ నుంచి IDEA కింద కుటుంబహక్కులు ప్రారంభం అవుతాయి. Birth to Three జాతి, సంస్కృతి, మతం, ఆదాయ స్థాయి, లేదా వైకల్యత
ఆధారంగా ఎలాంటి వివక్షత చూపించదు.



మీరు IDEA పూర్తి కాపీని కోరుకుంటే, **Birth23.org** ని సందర్శించండి మరియు About Us(మా గురించి) మీద ఆ తరువాత Related Laws and Regulations(సంబంధిత చట్టాలు మరియు నిబంధనలు) మీద క్లిక్ చేయండి; లేదా ప్రింటెడ్ కాపీ కొరకు **860-500-4400** వద్ద మాకు కాల్ చేయండి.

## ప్రతి తల్లిదండ్రులకు IDEA దిగువ పేర్కొన్న సంరక్షణలను అందిస్తుంది:



### 1. సమాచారాంతర సమ్మతి అందించే హక్కు:

తమ బిడ్డను మదింపు చేయడానికి ముందు; సర్వీస్‌లు ప్రారంభం కావడానికి ముందు లేదా మార్చినప్పుడు; మరియు వారి బిడ్డ లేదా కుటుంబం గురించిన సమాచారాన్ని మరెవరితోనైనా పంచుకోవడానికి ముందు తల్లిదండ్రులు విధిగా రాతపూర్వక అనుమతిని ఇవ్వాలి. నిర్ణయాలు తీసుకోమని అడగడానికి ముందు లేదా

రాతపూర్వక సమ్మతి ఇవ్వమని కోరడానికి ముందు, తల్లిదండ్రులకు పూర్తి సమాచారం ఇస్తుంది, ప్రోగ్రామ్ గురించి వివరిస్తారు. ఏ సమయంలోనైనా రాతపూర్వక సమ్మతిని రద్దు చేయవచ్చు.

### 2. రాతపూర్వక నోటీస్ అందుకునే హక్కు:

ఏవైనా మదింపులు లేదా మూల్యాంకనాలు చేపట్టడానికి ముందు వారి ప్రోగ్రామ్ నుంచి తల్లిదండ్రులు విధిగా రాతపూర్వక నోటిస్‌ని పొందాలి. దీనికి అదనంగా, వీటికి సంబంధించి ఏవైనా నిర్ణయాలు తీసుకోవడానికి ముందు సముచితమైన సమయంలోగా విధిగా రాతపూర్వక నోటీస్ ఇవ్వాలి.

- అర్హత
- Individualized Family Service Plan (IFSP, వ్యక్తిగత ఫ్యామిలీ సర్వీస్ ప్లాన్) మీటింగ్‌లు
- సర్వీస్‌లు ప్రారంభించడం లేదా మార్చడం
- సర్వీస్‌లను తిరస్కరించడం
- Birth to Three నుంచి నిష్క్రమించడం

## 3. కోఆర్డినేటెడ్ IFSP లేదా వ్యక్తిగతీకరించిన కుటుంబ సర్వీస్ ప్లాన్‌కొరకు హక్కు:

IFSP అని పిలిచే వ్యక్తిగత ప్లాన్, తమ కొరకు మరియు తమ బిడ్డ కొరకు కుటుంబ ఫలితాలను రికార్డ్ చేయడానికి టీమ్ ద్వారా అభివృద్ధి చేయబడింది. ఇది ఆ ఫలితాలను సాధించడానికి అత్యుత్తమంగా సాయపడేందుకు Birth to Three అందించే మద్దతును జాబితా చేస్తుంది, Early Intervention Services (EIS, ఎర్లీ ఇంటర్వెన్షన్ సర్వీస్‌లు) ఎప్పుడు, ఎక్కడ, మరియు ఎలా జరుగుతాయనే దానిని వివరిస్తుంది. తాము అంగీకరించే సేవలను ప్రభావితం కాకుండా IFSP అందించే కొన్ని సేవలను తిరస్కరించాలని తల్లిదండ్రులు ఎంచుకోవచ్చు. IFSP సృష్టించడానికి సర్వీస్ కో ఆర్డినేటర్, ఇతర టీమ్ సభ్యులతో పేరెంట్ మరియు ఇతర కుటుంబసభ్యులు పనిచేస్తారు.

పేరెంట్ ఒక అడ్వకేట్‌తో సహా అతడు లేదా ఆమె కోరుకునే ఎవరినైనా IFSP మీటింగ్‌కు ఆహ్వానించవచ్చు. IFSPని ప్రతి ఆరునెలలకు లేదా అవసరమైతే దానికంటే ముందు సమీక్షిస్తారు.

సందర్శనల మధ్య కుటుంబాలు ఏమి చేస్తాయనే దానిపైనే Early Intervention(ఎర్లీ ఫోకస్) దృష్టి సారిస్తుంది కనుక, ప్రతి పేరెంట్ సందర్శనల సమయం, తేదీ మరియు స్థలాన్ని మరియు IFSP మీటింగ్‌లను షెడ్యూల్ చేయడంలో చురుకుగా పాల్గొంటారు.

రివ్యూ మీటింగ్ అప్పుడే ముగిసినప్పటికీ, ఏ సమయంలోనైనా IFSPని సమీక్షించాలని పేరెంట్ అభ్యర్ధించవచ్చు.

## 4. సహజ వాతావరణాల్లో సేవలను పొందడానికి హక్కు:

సహజ వాతావరణాలు అనేవి బిడ్డ జీవించే, నేర్చుకునే మరియు ఆడుకునే దానికంటే ఇంకా ఎక్కువగా ఉంటాయి. సహజ వాతావరణాల్లో బిడ్డ తమ రోజువారీ జీవితంలో ఇంటి వద్ద మరియు వారి కమ్యూనిటీలో భాగం చేపట్టే అన్ని కార్యకలాపాలు మరియు దినచర్యలు ఉంటాయి. Early Intervention (EI, ఎర్లీ ఇంటర్వెన్షన్) మధ్య ఆ రెగ్యులర్ కార్యకలాపాల్లో భాగంగా చేపట్టగల వ్యూహాలపై ప్రతి పేరెంట్ మరియు వారి టీమ్ కలిసి పనిచేస్తారు. చిన్నపాటి మార్పులు చేసి, వాటిని రోజంతా కూడా పునరావృతం చేయడం ద్వారా బిడ్డకు కొత్త నైపుణ్యాలు అభివృద్ధి చెందుతాయి. కుటుంబ సహజ వాతావరణానికి భిన్నంగా ఎక్కడైనా సందర్శన పూర్తి చేయాల్సి ఉన్నప్పుడు, IFSP టీమ్ ప్లాన్‌లో రాతపూర్వక సమర్ధత అందించాలి.

## 5. గోప్యతకు హక్కు:

బిడ్డ లేదా కుటుంబసభ్యుడిని వ్యక్తిగతంగా గుర్తించే ఏదైనా సమాచారాన్ని యాక్సెస్ చేసుకోవడం ఎంపిక చేసిన Birth to Three సిబ్బంది; లేదా స్టేట్ లేదా ఫెడరల్ ఆడిటర్లు లేదా అక్రిడేటింగ్ ఏజెన్సీలకు పరిమితం చేస్తుంది. తమ బిడ్డ ఎలక్ట్రానిక్ లేదా రాతపూర్వక రికార్డుల నుంచి సమాచారాన్ని మరెవరితోనైనా పేరెంట్ పంచుకోవచ్చు.

## 6. రివార్డులను సమీక్షించడం మరియు సవరించే హక్కు:

పేరెంట్ ఏ సమయంలోనైనా అతడి లేదా ఆమె Birth to Three రికార్డును తనిఖీ చేసి, సమీక్షించాలని కూడా కోరవచ్చు. అభ్యర్థనను పాటించడానికి ప్రోగ్రామ్‌కు 10 రోజుల వ్యవధి ఉంటుంది. ఫైల్‌ని సమీక్షించిన తరువాత, ఏదైనా తప్పుగా ఉన్నట్లుగా అతడు లేదా ఆమె భావించే ఏవైనా మార్పులను చేయమని లేదా రికార్డ్ అసంపూర్ణంగా ఉన్నట్లయితే సమాచారాన్ని జోడించమని కోరవచ్చు. బిడ్డ రికార్డులను మార్చాలనే అభ్యర్థనకు ప్రోగ్రామ్ అంగీకరిస్తే, నిర్ణయాలను సవాలు చేయడానికి హియరింగ్‌ని అభ్యర్థించవచ్చు. తమ బిడ్డ రికార్డు యొక్క ఒక ఉచిత కాపీని పేరెంట్ పొందవచ్చు. అదనపు కాపీల కొరకు ప్రోగ్రామ్‌లు ఛార్జ్ చేయవచ్చు.





## 7. రాతపూర్వక ఫిర్యాదు ఫైలు చేసే హక్కు:

ఆందోళనలను పరిష్కారించడానికి వేగవంతమైన మార్గం, కుటుంబ సర్వీస్ కో ర్డినేటర్ప్రోగ్రామ్ డైరెక్టర్, లేదా Birth to Three లీడ్ ఏజెన్సీతో మాట్లాడటం. పేరెంట్ అతడి/ఆమె హక్కులు ఉల్లంఘించినట్లుగా లేదా చట్టాన్ని ఉల్లంఘించినట్లుగా భావిస్తే, Birth to Three లీడ్ ఏజెన్సీ అయిన Office of Early Childhood (OEC)కు తల్లిదండ్రులు సంతకం చేసిన రాతపూర్వక పిర్యాదును ఫైల్ చేయవచ్చు. ఫిర్యాదును to **CTBirth23@ct.gov** కు ఇమెయిల్ చేయాలి, లేదా దీనికి మెయిల్ చేయాలి:

**Connecticut Birth to Three System 450**
**Columbus Blvd., Suite 205**
**Hartford, CT 06103**

ఒక రాతపూర్వక ఫిర్యాదు కాపీని Birth to Three ప్రోగ్రామ్‌కు కూడా విధిగా పంపాలి. పేరెంట్ ద్వారా పంపితే బాగుంటుంది, అయితే అది ఎంచుకుంటే లీడ్ ఏజెన్సీ సాయపడగలదు.

లీడ్ ఏజెన్సీ ఫిర్యాదు అందుకున్న అరవై (60) క్యాలెండర్ దినాల్లో రాతపూర్వక ఫిర్యాదుకు పరిశోధిస్తుంది, ప్రతిస్పందిస్తుంది. భిన్నాభిప్రాయాలు పరిష్కరించేటప్పుడు, పేరెంట్ మరియు టీమ్ ప్లాన్ మార్చాలని అంగీకరించినట్లయితే తప్ప ప్రస్తుత IFSPలోని వివరించిన విదంగా EI సపోర్ట్‌ని పొందడాన్ని కొనసాగించాలని కుటుంబం ఎంచుకోవచ్చు.

## 8. వివిధాలను పరిష్కరించే ప్రక్రియ:

భిన్నాభిప్రాయాలను పరిష్కరించడానికి లేదా చట్టాన్ని ఉల్లంఘించినట్లు Birth to Three తెలియజేయడానికి మరొక మార్గం మధ్యవర్తిత్వం లేదా విచారణను అభ్యర్థించడం. మధ్యవర్తిత్వం అనేది నిష్పాక్షిక, శిక్షణ పొందిన మధ్యవర్తితో సమ్మతించని వివరాల గురించి మాట్లాడటానికి పేరెంట్ మరియు ప్రోగ్రామ్ సిబ్బంది మాట్లాడటానికి అనుమతిస్తుంది. ఇద్దరికి ఆమోదయోగ్యమైన పరిష్కారాన్ని కనుగొనడానికి మరియు మధ్యవర్తి తల్లిదండ్రులు మరియు ప్రోగ్రామ్‌తో కలిపి పనిచేస్తారు, ఒప్పంద నిబంధనలను నమోదు చేస్తారు. డ్యూ ప్రాసెస్ హియరింగ్ అభ్యర్థిస్తూ పేరెంట్ OECని అభ్యర్థించవచ్చు. ఒక నిష్పాక్షిక హియరింగ్ ఆఫీసర్ ముందు అత్యంత లాంఛనప్రాయంగా నిర్వహించబడుతుంది. పేరెంట్ సాధారణంగా అతి లేదా ఆమె అటార్నీ ద్వారా, మరియు Birth to Three సిస్టమ్ అసిస్టెంట్ అటార్నీ జర్నల్ ద్వారా ప్రాతినిధ్యం వహిస్తాయి.

Mediation in Early Intervention Services (ముందస్తు జోక్య సర్వీస్‌లో మధ్యవర్తిత్వం) లేదా Due Process Hearings(డ్యూ ప్రాసెస్ హియరింగ్)అని పిలిచే మరో బ్రోచర్ కాపీ అభ్యర్థనపై లభ్యమవుతుంది. కాపీ కొరకు, **CTBirth23@ct.gov** కు ఇమెయిల్ పంపండి లేదా **860-500-4400** కు కాల్ చేయండి.



# ప్రశ్నలున్నాయా?

తల్లిదండ్రుల హక్కుల గురించి మరింత సమాచారం కొరకు, ముందుగా సర్వీస్ కోఆర్డినేటర్టీమ్‌లో ఉన్న ఎవరితోనైనా, లేదా సూపర్‌వైజర్ లేదా ప్రోగ్రామ్ డైరెక్టర్‌తో మాట్లాడండి. మరో పేరెంట్‌తో మాట్లాడటానికి, సంప్రదించండి:

## CONNECTICUT PARENT ADVOCACY CENTER

**860-739-3089**

**338 Main Street**
**Niantic, CT 06357**

**CPACInc.org ● cpac@cpacinc.org**

పేరెంట్ ఏ సమయంలోనైనా IDEA పార్ట్ C కొరకు Birth to Three లీడ్ ఏజెన్సీ వలే Office of Early Childhood (OEC) ఆఫీసును కూడా సంప్రదించవచ్చు.

## CT OFFICE OF EARLY CHILDHOOD

**860-500-4400**

## BIRTH TO THREE SYSTEM

**450 Columbus Boulevard**
**Suite 205**
**Hartford, CT 06103**

**Birth23.org ● CTBirth23@ct.gov**

ఈ ప్రొడక్ట్ Individuals with Disabilities Education Act (వైకల్యత ఉన్న వ్యక్తుల విద్యా చట్టం) కింద U.S. Department of Education(యుఎస్ డిపార్ట్ మెంట్ ఆఫ్ ఎడ్యుకేషన్) అందించే నిధుల ద్వారా ఈ ప్రొడక్ట్ అభివృద్ధి చేశారు.

OEC